# మల్లెపూవు మల్లెపూవు

దివివాడ కాంతారావు



గంగాధరం యీ యాభైయేళ్లలో యీనాడే గంగను, నెత్తిన కాదు, కళ్ళల్లో ధరించాడు. మగవాడు, చదువుకున్నవాడు, పెద్ద వుద్యోగంలోవున్నవాడు, కళ్ళల్లో నీరు తెచ్చుకోకూడదన్న నియమం పెట్టుకున్నవాడు—యీ క్షణంలో తనకు తెలియకుండానే యిలా అయిపోయాడు. పాతికేళ్ళపైగా, తనతో నమ్మకంగా, వినయంతో కాపరంచేస్తున్న పార్వతమ్మ కింద బెర్తులో నిద్దరపోతోంది. ఒకేఒక కొడుకు బాబిగాడు అటుపక్క పై బెర్తులో పడుకున్నాడు. ఒక్కకూతురు జయ దిగువ బెర్తులో కనిపిస్తోంది.

చప్పున గంగాధరానికి అర్ధరాత్రిమీద తెలివి వచ్చేసింది. నడుస్తున్న రైలుపట్టాలు తప్పినట్లు అనిపించింది. అలా జరగలేదని నిర్ధారించుకున్నా మరి నిద్దరపట్టలేదు. జయ నిశ్చింతగా పడుకుంది. చిన్నప్పటి నించీ ప్రశ్నిస్తూనే వుంది. నాలుగోయేట కామోసు నిండు జాబిలిని చూసి చందమామకు చెవులెందుకు లేవని ప్రశ్నించింది. అడుక్కుంటున్న అనాధబాలుడ్ని చూసి తను తినకుండా పెట్టింది.

గంగాధరానికి చలివేసినట్లనిపించి ఫేను ఆపు చేసాడు. అలా వంగినప్పుడు పెళ్ళాం నీలిదీపం వెలుగులో కనిపించింది. అసలు యీ పాతికేళ్ళలో పాతికసార్లు కాదు ఒక్కసారైనా పార్వతమ్మగురించి తను తలచాడా? పెళ్ళానికి వేరేసమస్య లుంటాయా? తన సమస్యలే ఆవిడ సమస్యలనుకున్నాడు. వచ్చిన కొత్తలో ఆమెతో గడపిన జీవితం యిప్పుడే జ్ఞప్తికి వచ్చింది. చీటికిమాటికీ ఆవేశపడే అత్తగారు, మాటల్లో అమృతం వర్షించి, చేతల్లో కాళ్ళు విరగ్గొట్టే మామగారు, అవకాశం దొరికినప్పుడల్లా జుత్తుపట్టుకుని వంచాలనే ఆడబడుచులు వీళ్ళంతా శత్రువుల్లా వుంటే తనుమిత్రుడు కాలేకపోయాడు. గంగాధరం తల్లికొడుకు. ఆమె గీచినగీటు దాటి యెరగడు. తం

నీతులతో రంగరించి వదిలేసాడు. పార్వతమ్మ ఆరోజుల్లో అతనిని ఆరాధించింది కాబట్టి తనను అంటిపెట్టుకునే వుందనుకున్నాడు. ఆమెను కుక్కలా యింటపడి వుండు అని అవగాహించిన వాడ్ని ఆ యిల్లాలు యేం చేసి ఆరాధిస్తుందని యీనాటికి తట్టింది. పార్వతమ్మ దేవునిపిత్తం యీ దీనురాలి భాగ్యం అనుకుని కష్టాలు భరించి వుంటుంది. మనసులో ఒకటి పెట్టుకుని మాటల్లో తనను పొగిడి వుంటుంది. ఎవరి కర్మకు వారుపోతారని అనుకుని, బలవంతంగా చచ్చి భూతమయ్యేబదులు; భరిస్తూ బతికితే చివరకు ముక్తయినా లభిస్తుందనే బతికింది.

వినా...ఆమె కడుపునిండా తాగి పుష్కలంగా పాలిచ్చిన ఆవులా యింట్లో అందరి సేవా చేసింది. ఒకనాడు గండ్ర గా అడిగాన్ని ప్రశ్నించలేదు. అతను ప్రశ్నించుకోడానికి అవకాశం యివ్వలేదు.

మళ్లీ ఉక్కబోస్తోంది. ఫేను వేసాడు. తన పై ఆఫీసరు, అంగడిలో అమ్మేవాడు, రాజకీయదురంధరుడు, వేదాంతి, వైద్యుడు యిలా యెందరో తన పాలిట దొంగల్లా కనిపించారు. వాళ్ళ మధ్యలో జీవించాలంటే తనూ ఒక దొంగ కావాలని అనుకున్నాడు ఆ రోజుల్లో! క్కరలేని మనిషిని గొర్రెకూడా కరవినట్లు, అర్థబలం లేనిమనిషిని తోటి మనుషులే కరుస్తారని — ఎన్నో దారులు కనిపించినా, న్యాయం విచారించి, ఒక్కదారినే పోయాడు. కడుపునింపుకోకుండా నిలవ చేసాడు. అలా నిలవచేసిన డబ్బంతా ఖర్చుపెట్టి, కడుపు పండిన బేరం చేసాడు. అల్లుడు—గడించలేని అల్లుడు. అందానికి అందం, తెలివికి తెలివి, చదువులో ఫస్టు, ఆ ఫస్టుక్లాసు చదువు, ఫస్టుక్లాసైన వుద్యోగంకోసమే కన్నట్లు అతను ఐ. ఏ. ఎస్. తల్లి తండ్రికి ఒక్కడే కొడుకు. తండ్రి దోచిన ఆస్తికంతటికీ వారసుడు.

అలాంటి అల్లుడ్ని సంపాదిస్తే, అమ్మాయి 'అడ్డుపెట్టింది. అసిధంగా పిగ్గువల్ల - అడ్డుపెట్టిందనుకున్నాడు. జయ ఆనాడు చేసిన వాదనను తెలియనిపిల్ల, చిన్నవయసులో అన్నమాటలుగా తీసుకున్నాడు. అమ్మాయి చదువుతో వివేకాన్ని ఆర్జించుకున్నదని అనడు తట్టలేదు.

# ముళ్ళపొద - మల్లెపొద

డబ్బు నార్జించుకున్నవాడు డబ్బుకే విలువనిచ్చాడు. హోదాలో నున్నవాడు హోదాకే విలువనిచ్చాడు. అమ్మాయి ఆర్జించుకున్న వివేకానికి విలువనీయలేదు. ఆమె ఆనాడు వేసిన చివర్రెళ్ళను 'ట్రాష్' అనుకుని అగ్గియిపోయి అమ్మాయిమెడ వంచేసాడు. ఇలా యింకొకరి అమ్మాయి అయితే వంచగలిగేవాడా?

తనలాంటివాడు, అహంతో గంజితాగినా అమృతం తాగుతున్నా ననుకుంటాడు. పాపాలు చేసినా సుఖంగా వుండేటట్లు చెయ్యమని ప్రార్థిస్తాడు. దేవునికి మొక్కి ఫలితం అందుకోడానికి పూజారికి లంచం యివ్వడానికి వెనుదీయడు. తనకు తనే భయపడుతూ బతుకుతాడు. ధూపంవేసి రూపం సందర్శించాలని తాపత్రయ పడతాడు. అలాంటి వాడిప్పుడు ఒకకాలు ముళ్లపొదమీద, యింకో కాలు మల్లెపొదమీద వేసి నిల్చున్నా ననుకుంటున్నాడు.

తన కూతురు—ముత్యాల పందిరిలో పెళ్లిచేసాననుకున్నాడు. ఇప్పుడు ఆ పందిరకూలి ముత్యాలందరూ యేరుకు పోయారని తట్టింది. రాక్షసులలాంటి మనుషులు బూట్లతో నలిపి తునకలు చేసారు. తన కూతురు — జయ. ప్రశ్నిస్తూ తనను ప్రశ్నించుకునేటట్లు చేస్తోంది. ప్రశ్నించుకోలేని మనిషి కొయ్యబొమ్మ—దిష్టిబొమ్మ. ఇన్ని సంవత్సరాలు తనో దిష్టిబొమ్మ—కొయ్యబొమ్మ. అత్తారింటినించి వచ్చి మరి వెళ్లనన్న కూతుర్ని చూసి ఆనాడు కోతిలా గెంతాడు. కోతిని చూసిన చిన్నపిల్లలా జయ ఆవేళ తనవేపు చూసింది. ఏమీ చెప్పదు. కారణాలేవీ చెప్పదు. ఆ ముఖంలో యిదివరకున్న అమాయకత లేదు. ఇదివరకున్న వెలుగువర్చస్సు చెల్లాచెదురు కాలేదు. అత్తవారిగురించేమీ చెప్పదు. చెప్పకున్నది అత్తవారే!

'అమ్మాయికి గర్వం
అప్పటికే వాదిస్తుంది.
పెద్దలందు మర్యాదలేదు
దైవభక్తి లేదు
ఒక పూజా పునస్కారంలేదు.
సంసారం చెయ్యటం చేతకాదు.
విద్యవున్నా వినయంలేదు

ముక్తికోసం ప్రాకులాటలేదు.

పార్వతమ్మను చూసి యీ సంబంధం చేసాం.

జయ పార్వతమ్మ కాలేదని వాళ్ళ ఆక్షేపణ. జయ భర్త విశ్వేశ్వరరావు. జయ మామగారు అచ్యుతరామయ్య! వి. రావుకు జ్ఞానం వచ్చేసరికి, తహశిల్దారు అచ్యుతరామయ్య అల్లుని చావుతో కాస్త మెత్తబడ్డాడు. ఆ మెత్తదనం కొడుక్కి ఆదర్శమైంది. విధేయతను కాంక్షించి తల్లిదండ్రులు అతనిని మానసికంగా యెదగనియ్యలేదు. చదువు—యిల్లు. లోకం చూడలేదు. తల్లిదండ్రులే అతగాడికి వేదం. ఆఫీసు ఒక యింద్రభవనం. ఉద్యోగం ఒక కల్పవృక్షం.

జయ వీళ్లయింట్లో అడుగుపెట్టగానే వీళ్ల బతుకంతా విడ్డూరంగా కనిపించింది. ప్రతిదీ రివాజు ప్రకారం జరగాలి. చేయవలసిన ప్రతిపనికీ యేదో అర్థంలేని అడ్డంకు. వీళ్ళు భయపడకుండా వున్నది యేదీ లేదు. వర్షం దగ్గరనించి, దేవుని దశావతారాలవరకూ భయపడ్తారు. పింగిలి చేతో కాకికి గాటరుగానీ, శనివారం వస్తే యేడుకొండలవాడి సంకీర్తనలు చెయ్యించి, అడ్డమైనవన్నీ కోరుకుంటుంటారు. అలా కోడలు చెయ్యదని అత్తగారికోపం. కొడుకుతో దేవునికి కోపం వస్తుందని చెప్పడం. మామగారు చేసిన పాపాలన్నీ మరచి, గీతోపన్యాసాలివ్వటం. సత్యం సనాతనం ఒక్కమతం యందే వుందని పెళ్లిందగ్గర లానే కోడలు దగ్గరా ఉద్యాలు కోస్తే— కోడలు వూరుకోక సత్యం మతాలంటేకాదు వెలుపలకూడా వుందని వాదిస్తే—మామగారికి జవాబులు చెప్పిందని తల్లి కొడుకుతో రిపోర్టు. ఈశ్వరుని కీర్తించని జన్మ నరకాల పాలౌతుందని విధవాడబడుచు ఉపన్యాసాలిస్తుంది. ఆవిడ మతి కొద్దిగా చెలించింది. దానికి కారణాలు వూహించిన జయ అత్తగారిని అడిగింది 'మీ చాదస్తం గాని — అంత చక్కనావిడ. వయసులో భర్త పోతే — యింకో పెళ్ళయినా చెయ్యలేకపోయారు? మీ ఆచారం చెయ్యనివ్వకపోతే కాస్త చదివించి స్వయంగా బతికే హక్కును కల్పించలేకపోయారా?'

అత్తగారు కొంగకుతో యేడుస్తూ, చెప్పకుంది '.మ ఖర్మ యీ రాకాసి నా

కూతుర్నేం చూస్తుందని?'

వి. రావు యింట్లో పెళ్ళాన్నేమీ అడక్కుండా సినిమాకు టిక్కెట్టు కొన్నానని కారులో వూరు బయటకు తీసుకు వెళ్లాడు. రోడ్డువార మామిడితోట. తోటమధ్యలో తులసికోట. దానిమీద ఒక మహోయిల్లాలి జ్ఞాపకార్థంగా కట్టినట్లు పెద్ద అక్షరాలతో రాసివుంది.

'ఇదేనా సినిమా హాలు?'

'నీతో చాలసేపు మాటాడాలని.'

'దీ కే అబద్ధం ఆడాలా?'

'అమ్మా నాన్నకు, తెలియకూడదని"

'వాళ్ళదగ్గరైనా దాపరికం లేదనుకున్నాను.'

'నీదగ్గర వుందని...'


# ...ఇంక ఇప్పుడు!




**ఈ తలనొప్పి మాత్ర మాత్రమే కలిగి ఉంది — హెచ్చు శక్తి + రక్షణ**

హెచ్చు శక్తి ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో బాధను తొలగించే అదనపు పదార్థములు ఉన్నాయి. అది త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా, ఉపశమనమును కలిగిస్తుంది.

రక్షణ ఎందుకంటె, అవేదన్ ప్లస్‌లో చాల కాలము వాడినా హానికరమైన చెడు ఫలితములను కలిగించే పదార్థములు ఏవీ లేవు.

**తలనొప్పి, జలుబు, ఫ్లూ, ఒంటి నొప్పి, పంటి నొప్పి మరియు బహిష్టు రోజులలో అవేదన్ ప్లస్‌ను వేసుకోండి.**

మోతాదు: ఒకే ఒక బిళ్ల చాలును (నొప్పి తీవ్రముగా ఉంటే రెండు బిళ్లలు వేసుకోండి).

20 బిళ్లల కుటుంబ ప్యాకులో కూడ లభిస్తోంది.

SQUIBB® SARABHAI CHEMICALS avedan® plus

ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుడు ఉపయోగదారులు కరంచంద్ ప్రేంచంద్ ప్రైవేట్ లిమిటెడ్.

Shilpi HPMA-2A/72 Tel

'హాఁ—వుంది'

వి. రావు అనుకొని జవాబు వినగానే వెన్వెన మాటాడలేదు. తులసికోటవేపు చూస్తూ కాస్సేపయ్యాక—

'ఎవరో యిల్లాలు—ఆరాధనకు ఫలితం.'

'అతగాడు అలా అనుకొని కట్టించాడంటారా?'

'అలాంటి నమ్మకం కుదరకపోతే కట్టిస్తాడా?'

'ఆవిడ బ్రతికినన్నాళ్ళు ఒక బానిసలా చూసుంటాడామెను. ఆమె చచ్చాకే ఆ ఆరాధన— నోరున్నా నోరులేని గోవులా వుండేదని.'

'నివ్వెందుకలా అనుకోవాలి?'

'ఆడదాని ఆరాధనకు తగ్గ గొప్పతనం...'

'మగడిలో వుండాలంటావ్? ప్రేమించని ఆడదానికి ఆ గొప్పతనం యెలా కనిపిస్తుంది?'

జయ ఒకసారి తలెత్తి చూసింది నిదానంగా!

'ఎవరో అన్నారు ప్రేమ ఒక జ్వాల అని. అది నిత్యం వెలగాలంటే అందులో అనురాగపుచిప్పలు పడవెయ్యాలి స్వామీ?'

ఈ మాటలు తన మీదే విసిరిందని వి. రావు వెనువెంటనే కొద్దిగా వేడెక్కి 'ఏం లోటు చేసాను జయా? ఇంట్లో యేం తక్కువ చెప్పు? డబ్బు, బట్ట, పెద్ద భవనం, హోదా, కారు··· ఈ కారు మీద యీ ప్రశాంతమైన స్థలానికి నా

# ముళ్ళపొద - మల్లెపొద

ప్రక్కన కూర్చొని వస్తే— నీకు హాయిగా లేదూ? చెప్పు—చెప్పవేం?'

'లేదు' నెమ్మదిగానే అంది.

'ఏంచేత?'

చిన్నవ్వుతో 'విన్నాను— తినలేదులెండి. కోడిమాంసం చాలా రుచిగా సుఖాలనిచ్చే సంపదలా వుంటుంది. కోడిని వెంట తరిమి పట్టుకుని, పీకకోసే ఘట్టాన్ని మీరు చూస్తే అంత రుచైన కోడిమాంసం మీరు తినలేరు. నేను ఆ ఘట్టాన్ని చూసాను. మీరు చూడలేదు. వండిన మాంసాన్నే కమ్మగా తింటున్నారు.'

'అంటే.'

'ఇంకా విడమర్చి చెప్పాలా? ఆ కారు కొనియిచ్చిన మానాన్న నోరు కట్టుకుని గడించిన బాధ నేను కళ్ళారా చూసాను కాబట్టి— హాయిగా దానిమీద యెలా తిరగ్గలను?'

నిశ్శబ్దం తరవాత యేదో మరచి గుర్తుకు తెచ్చుకున్నట్టు వి. రావు కాస్త వుదాసీనంగా 'నువ్వు మా అక్క విషయంలో అనవసరంగా జోక్యం చేసుకోకు'

జయ ఆకాశంవేపు చూసి అంత విశాలంగా అంత నిర్మలంగా వున్నాననుకుంది. అందుకే ఆ నవ్వు ముఖంనించి విడిచిపెట్ట లేదు.

'మీరో డ్రాఫ్టు రాసి మీ మెదడునించి కారిన తేనె అని తృప్తిపడరా? మీరు జారీ చేసిన ఆర్డరుమీద సంతకం పెట్టినప్పుడల్లా మీరు గర్వంతో ముందుకు పోరా?... అలాగే మీ అక్క కాలుచేతులు ఆడుతున్నప్పుడు, మెదడు పనిచేస్తున్నప్పుడు - బలవంతంగా ఆమెచేత హరినామస్మరణ చెయిస్తా రెందుకు?'

'తృప్తికోసం—గర్వంకోసం'

'మీరన్నవి యిస్తే ఆమె అప్పుడప్పుడూ అలా పిచ్చిపిచ్చిగా వాగదు, నటించదు'

'నీకా నమ్మకాలు లేకపోవచ్చు. అది దానికర్మ'


'కర్మయందు నాకు నమ్మకం లేదని మీ రెందుకనుకోవాలి? నమ్ముతాను కర్మ సిద్ధాంతాన్ని — యెప్పుడు? ఎందుకు? ప్రయత్నించాక చెయ్యదాటి పోయినప్పుడు లేక ఓడిపోయినప్పుడు ధైర్యం తెచ్చుకోడానికి కర్మని నమ్ముతాను. అలా వచ్చిన ధైర్యంతో పోతున్న శక్తిని మళ్ళీ పుంజుకుని, మళ్ళీమళ్ళీ ప్రయత్నిస్తాను. విడిచిపెట్టను—ప్రయత్నిస్తాను. అందుకే మనిషి జన్మయెత్తాను.'

'మా అమ్మా నాన్నకు కోపం తెప్పించడమే నీ ఉద్దేశం అయితే.'

'అర్థంలేని స్వార్థంతోనో, అసమర్థతతోనో—పనిచెయ్యగలిగే చేతుల్ని బలవంతాన తెగేస్తుంటే — ఆలోచించే మెదడుకు అదేపనిగా మత్తుమందు యెక్కిస్తుంటే—చూస్తూ కూర్చోమంటారా?'

'నాకిష్టంలేదు. అంతే...!' కటువుగా తేల్చేసి లేచిపోయాడు. ఈ మగడు యిలాంటి అసమర్థతను నౌఖరీలోనూ ఉపయోగించి, పనిచెయ్యగలిగే యెన్ని చేతులను ఖండిస్తున్నాడో, యెన్నిబుద్ధులను రాపాడించి రాటుదేరుస్తున్నాడో ననిపించిందామెకు. ఇద్దరిమధ్యా వంతెన వేయగలిగే వేమైనా వున్నాయేమోనని వెతుకుతున్న జయ యింకేమీ అనకుండా వూరుకుంది. తిరిగి మౌనంగానే వచ్చేసారు.

అతను యెడముఖం పెడముఖం పెట్టినా జయ రోజూకు రోజూ యింట్లో మామూలుగానే మెసలుతోంది. అలా మామూలుగా మెసలడానికి కారణం ఆ యిల్లు కాదు. ఆ యింట్లో మనుషులు కాదు. ఇంటి బయటా— ఊరిబయటా — చుట్టూవున్న ప్రకృతి— అందులో జరిగే మనుషులూ—వాళ్ళగాధలూ, అనుభవాలూ—



శేషించి వాళ్ళు ఓర్పు—త్యాగం... ముకుళించిన కలువ వికశించడానికి వచ్చిన వెన్నెలలా యివి ఆమెకు కనిపిస్తున్నయ్. నెత్తిమీది ఆకాశం, వెలిగేచుక్కలు, వాటి ఆకారాలు—దూరాలూ...తెలుసుకుని అర్థంచేసుకోవడానికి చేసే ప్రయత్నంలో అలా పోర్టికోలో వాలు కుర్చీమీద ఒంటరిగా కూర్చొని చూస్తూ యెంతసేపటికోగానీ భర్తదగ్గరలో వున్నాడని జయ గుర్తుపట్టలేదు. ఆయన యేదో అడగాలనే వచ్చాడు. అందుకే వచ్చాడని ఆమెకూ తెలుసు. ఆ విషయం అప్పుడే ఒక పెద్ద సమస్యయ్యె యింట్లో కూర్చుంది. అత్తగారు యెడ్చేసింది. మామగారు యిలా జరగడానికి వీల్లేదని పట్టుబట్టారు. ఊళ్లో అప్పుడే వాళ్ళచుట్టాలలోనేకాదు ఆఫీసులో తనకింద వాళ్ళకు కూడా తెలిసిపోయింది. ఇది ఒక హాట్ న్యూస్ అయిపోయింది.

'నాకు యిష్టంలేదు.'

'నేనేం తప్పుచేసాను ?'

'ఇల్లు కనిపెట్టుకుని ఉండు — అంతే చాలు'.

'ఇల్లువదిలి యెక్కడకు పోతున్నా. నా కాళ్లుచేతులు గట్టిగా వున్నాయ్. ఇంటి పనులు చేసుకుంటున్నాను ఆడదాన్ని—అలంకరించు కుంటున్నాను. మనిషిని—మనిషిగా బ్రతకాలని ప్రయత్నిస్తున్నాను.'

'జయా — ప్రతీదానికి నాతో వాదనలోనికి దిగకు.'

'నా వాదనలో యేమైనా తప్పుంటే... నిరూపించి మీకు దాసోహంచేసే పరిస్థితి కల్పించండి.'

'నీవ్వి వుద్యోగం చెయ్యటం నా కిష్టంలేదు.'

'ప్రక్కనే ప్రవేటు కాలేజీ వుంది. వీలాగూ యింత చదివాను. తీరుబడి వుంది. నన్ను వుత్తేజపరచిన విషయాలు నలుగురికీ పంచిపెట్టడంలో తప్పేం వుంది ? కుటుంబమర్యాదను నేనెలా కాల్చేస్తున్నాను ?'

'నీ పిల్లలకు పంచిపెట్టు.'

'మీరూ అదే అన్నారూ ? చిన్ననాటి నించీ యిది నా చెయ్యి—ఇది నానోరూ—ఇది నాదీ. వగైరా నా నా నాతోనే మొదలైన జీవితాన్ని, నా నాతోనే బ్రతికి, నా నాతోనే అంత మొందనివ్వ మంటారా ? నన్నో జలగకన్నా చీమలా బ్రతకనివ్వరా?'

'నా ఉద్దేశాలు వేరు.'

'ఉద్దేశాలే కావు—మీ గమ్యం ఒకటి నా గమ్యం యింకొకటి కావచ్చు. పోనీ నా గమ్యం చేరడానికి మీరు సహాయం చెయ్యకపోవచ్చు. అడ్డు రాకండావుంటే అదే చాలు.'

ఇంత వాదించినా ఆమెముఖం వాడిపోలేదు, వికశించిన పువ్వులానే వుంది. ఆ చీకట్లో అతనివేపు కళ్ళు నిలబెట్టి చూసింది. ఆ చూపులు చీకట్లోనికి టార్చిలైటులా వెలుగును వెదజల్లాయి. మొగుడు ఆ వెలుగు యెక్కడ తనముఖం మీద పడిపోతోందోనని, యినపతెరలాంటి మనసును అడ్డుపెట్టుకున్నాడు. ముఖం త్రిప్పేసాడు. మెరిసే నక్షత్రాలనుకాక, తెగిపోయి జారుతున్న ఉల్కలను చూస్తున్నాడు. కోపాన్ని గొంతువరకు మింగినవి. రావు యెంతసేసో కక్కకండా వుండలేకపోయాడు. ఆమె అన్న యింకో చిన్నమాట నోటిలో క్రరపెట్టి గొలికివట్టు

# సహృదయా!

సహృదయా!
కను విప్పరా!
లోకం పోకడ కనరా!
పేదల శోకం వినరా!

ఎల్లకాలం
పల్లవి ఒకటేనా?
తీమన్మథులకథలు
రాణివాసాల సికత

కోటల ఎత్తును
అగడ్తల లోతును
వినువీధులు తాకే మేడలను
వింత వింతగా వర్ణించడమేనా?

తా మెచ్చినది రంభ
తా మెచ్చని వాడు రావణుడు
కాళీయమర్దనం
కంసుని హరణం

ఋషుల కోపతాపాలు
పతివ్రతల వధాలు, శాపాలు
అవేనా ఆధారాలు?
మనకు కథావస్తువులు?

ప్రజల గోడు మరి ఇక
ప్రతిబింబించే దెలా?
తోటి మానవుని జీవిత సమస్యలు
సూటిగా కాలేవా కవితావస్తువులు?

విప్పితే ఊహానేత్రం
సముద్రపు లోతును కొలువ వచ్చు
ఆకాశపు ఎత్తును అంచనా కట్టవచ్చు
అణువును ల్చ వచ్చు
ధర్మధాతల దానాల పొగడవచ్చు
నాయకుల హెచ్చులు మెచ్చవచ్చు
చేతలకెన్నో హేతువులు చూపవచ్చు

పిల్లిని పులిగా—తిమ్మిని బొమ్మిగా
మార్చవచ్చు

సహృదయా కలం పదును పెట్టరా!
రవి చూడని చోటేదో ప్రజకు
చూపెట్టరా!

కర్షకుని కడగండ్లు కానగలమె?
కష్టజీవి కన్నీరు తుడవ గలమె?
పేద బాధలు బాపగలమె?
ఆకలి గొన్నవానికి పట్టెడన్నము
వస్త్ర హీనుడికి జానెడు పేలిక
మండు టెండలో మాడువానికింత నీడ
విద్యా విహీనునికి అక్షర జ్ఞానం
ఇవ్వగలమె?

ప్రతినిత్యం—
పేదవాని బ్రతుకు బాటకు
పాతుతుంటే ముళ్ళ కంచెలు
నిద్రపోతుంటాయా మన కలాలు?
అమాయకుల విలువనా దోస్తుంటే
అన్యాయాలు బాహాటంగాజరుగుతుంటే
ముసుగు వేసుకుని మూలను కూర్చుం
టాయా మనకలాలు?

ప్రజారాజ్యం ఫలించలేదా కలంశక్తితో
ప్రజాస్వామ్యం— ప్రజాక్షేమం
ఫలించవా పాడితే కలం కంఠం విప్పి?

మనం పలికే పలుకులు
కదిలించాలి మనుష్యులను
చెప్పేమాటలు చేయాలి
దోహదం చేతలకు
జరుగుతున్న దొకటైతే
వ్రాస్తున్నది మరొకటైతే
కాదా కళంకం కలానికి?
కాదా అవమానం మానవత్వానికి?

—ఎల్. మాలకొండయ్య

యిరదే.

'ఈ ఉద్యోగంవల్ల మీ డబ్బు తగలేస్తున్నానన్నవాడు కూడా పోతుంది.'

వి. రావు ఘర్రుమన్నాడు. పామంత పైకి లేచాడు. చిరుతపులిలా గెంతాడు. చింతగింజలా కీమన్నాడు. చీకట్లో ప్రవాహంలా బొబ్బలుపెట్టాడు. అందుకే మగాడు ఆడదానియందు చూపించవలసిన కనీసపు సభ్యతను మరచిపోయాడు.

'కుక్కలాగుంటే వుండు. లేకపోతే పో.'

ఇంతమాట అంత కేకలో వేసేటప్పుడు ఆతనో మేరుపర్వతమో, కొమ్ములు తిరిగిన యెద్దో, పడగెత్తిన వైరాగినాగో ననుకుని వుంటాడు. కానీ యీనాటి పుట్టు కూలి ఆమె చచ్చిపోలేదు. ఈ కొమ్ముల్లేని దూడ పోట్లు ఆమెకు తగల్లేదు. ఈ మంటి బుక్కడం కరవకండా జడుస్తూ కదలి పోయింది. అందుకే ఆమె ఆ మరుచటి రోజు సదయమే మర్యాదగా అందరితో చెప్పి మరీ కన్నవారింటికి వచ్చేసింది. ఆ మరుచటిరోజు కాలేజిలో లెక్చరరు గిరీకి దరఖాస్తు పెట్టింది. ఈలోగా నలుగురి పిల్లలను పోగుచేసి చదువు నేర్పుతోంది.

గంగాధరం నిద్రపట్టక యిన్ని ప్రశ్నలు వేసుకుని యిన్నిసమాధానాలు—ఉషస్సు కిటికీ నించి చొచ్చుకునేవరకు తల్చుకున్నాడు. అంతవరకు చల్లనిగాలిని హాయిగా సరఫరా చేసిన ఫేను ఆపుతుండగా యేదో తట్టింది. 'స్విచ్' మళ్లీ ఆన్ చేసాడు. ఫేను తిరిగింది మళ్లీ ఆపు చేసాడు. ఆగింది. అలా నిద్దర పోతున్న పెళ్ళంవేపు చూస్తూ స్విచ్‌ని ఆపుతున్నాడు, వేస్తున్నాడు—ఆపుతున్నాడు వేస్తున్నాడు. ఒక్కసారి తనును గురించి తనే 'ఈ డబ్బు స్విచ్ నాదగ్గరవుంచుకుని — పెళ్లాన్ని యిన్నాళ్ళు బానిసగా వుపయోగించుకున్నాను. నా అల్లుడూ అదే చెయ్యబోయాడు. నా కూతురు విద్యతో విద్యుత్తు అయిందని మరచాడు. రెండు తుప్పలమధ్య గాలిలో యింకెంతకాలం దిష్టిబొమ్మలా వ్రేలాడగలను? మల్లెపొద వేపు కదలి, నిల్చుండిపోతాను.'

ఆ క్షణంలో అతని కన్నీరు ఆనంద భాష్పాలుగా మారాయి. కూతురు జయ్య అతని స్వర్గతుల్యమైన తృప్తికి చిహ్నమైంది. ●

evsrest/365a/ACW Tel




నాలుగు విధాలుగా దగ్గు నుండి పూర్తి ఉపశమనాన్ని కలిగించే ఒకే మందు

□ మెదడులో—గ్లైకోడిన్ దగ్గు యొక్క కేంద్రాన్ని అదుపులో పెడుతుంది.
□ గొంతుకలో—గ్లైకోడిన్ కఫమును విడదీసి, గొంతుక గరగర లాడుట నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. □ రొమ్ములో—గ్లైకోడిన్ బిగుసుకు పోయిన స్నాయువులను సడలించి సులభంగా ఊపిరి నడిపేలా చేస్తుంది. □ ఊపిరితిత్తులలో—గ్లైకోడిన్ అడ్డుపడిన ద్రవములను, కఫమును సడలిస్తుంది.

దగ్గునుండి పూర్తిగా ఉపశమనాన్ని కలిగించుటలో గ్లైకోడిన్‌లా ఏమందూ పనిచేయదు.

• త్వరగా పనిచేసేది • రుచిగా వుండేది • ఆదా అయినది.

భారతదేశంలో దగ్గుకు ఇంటింటా వాడే అతి నమ్మకమైన మందు

Alembic